నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

గురువారం 5 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 5, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12




చండూరులో రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించి కుర్చీలో ఆర్డీఓను కూర్చోబెడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

# మునుగోడు ఉప ఎన్నికల హామీలన్నీ అమలు

పనిచేసే వారికే మరోసారి అవకాశం ఇవ్వాలి

ఫ్లోరైడ్‌ను తరిమి సురక్షిత తాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే

పాలమూరు- రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులతో సస్యశ్యామలం కానున్న దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలు

మరోమోసానికే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల స్కీమ్

అభివృద్ధి నిరోధకుడు రాజగోపాల్‌రెడ్డి

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

చండూరులో ఎమ్మెల్యే కూసుకుంట్లతో కలిసి ఆర్డీఓ కార్యాలయం ప్రారంభం

## పది నెలల్లో రూ.550 కోట్ల అభివృద్ధి పనులు

మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలయ్యాయని, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 10 నెలల కాలంలోనే వేగంగా అభివృద్ధి పనులు చేయించారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. రెవెన్యూ డివిజన్‌గా మారిన చండూరులో బుధవారం ఆర్డీఓ కార్యాలయాన్ని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించి ఫ్లోరైడ్ భూతాన్ని పారదోలిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. వెనుకబడిన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు- రంగారెడ్డి, డిండి ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తవుతున్నాయని తెలిపారు. ఉప ఎన్నికల తర్వాత మునుగోడు నియోజకవర్గంలో రూ.550 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, పనిచేసే వారికే మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల స్కీమ్‌తో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రాజగోపాల్‌రెడ్డి అభివృద్ధి నిరోధకుడని, లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడిపే ఆయనతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

– చండూరు, అక్టోబర్ 4



రాజాపేటలో బతుకమ్మ చీరలు అందుకున్న మహిళలతో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

## దేశానికి దిక్సూచి తెలంగాణ

సీఎం కేసీఆర్‌ది జనరంజక పాలన

- బీఆర్‌ఎస్ ప్రభుత్వమే ప్రజలకు శ్రీరామరక్ష
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- రాజాపేట, తుర్కపల్లి మండలాల్లో గృహలక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరెల పంపిణీ

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

స్వరాష్ట్రంలో పేదల సొంతింటి కల సాకారం: ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్, యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేత

3లో..



భూదాన్‌పోచంపల్లిలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

## జిల్లా ఓటర్లు 4,39,100

ఓటరు తుది జాబితా విడుదల

2,19,792 మంది పురుషులు..

2,19,290 మంది స్త్రీలు

భువనగిరి నియోజకవర్గంలో 2,11,362, ఆలేరులో 2,27,738 మంది ఓటర్లు

అత్యధికంగా భువనగిరి మండలంలో 82,879

రెండు నెలల్లోనే 11,629 కొత్త ఓటర్లు నమోదు

రెండు నియోజకవర్గాల్లో 566 పోలింగ్ స్టేషన్లు



జిల్లా ఓటరు తుది జాబితా విడుదలైంది. ఆగస్టు 21న ముసాయిదా జాబితాను విడుదల చేసిన అధికారులు కొత్త ఓటర్ల నమోదుతోపాటు మార్పులు, చేర్పులు చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకుగానూ బుధవారం ఓటరు తుది జాబితాను కలెక్టర్ వినయ్‌క్రిష్ణారెడ్డి విడుదల చేశారు. భువనగిరి, ఆలేరు రెండు నియోజకవర్గాలకు కలిపి 4,39,100 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 2,19,792 మంది పురుషులు, 2,19,290 మంది స్త్రీలు, 18మంది థర్డ్ జెండర్లు. భువనగిరి నియోజకవర్గంలో 2,11,362 మంది, ఆలేరు నియోజకవర్గంలో 2,27,738 మంది ఓటర్లు ఉన్నారు. రెండు నెలల్లోనే 11,629 మంది కొత్తగా ఓటు నమోదు చేసుకున్నారు. భువనగిరి మండలంలో అత్యధికంగా 82, 879మంది ఓటర్లు ఉన్నారు. ఈ మేరకు ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల్లో 566 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.

– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ)

## కాంగ్రెస్, బీజేపీ మాయమాటలను ప్రజలు నమ్మరు

ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఆర్‌ఎస్‌దే విజయం

ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తుంగతుర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

7లో..



తుంగతుర్తిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్